RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్
సంపుటి : 3, సంచిక : 215

బుధవారం
జులై 23, 2025

పేజీలు : 4
వెల : రూ.3-00

## గురుకుల విద్యార్థులకు కరెంట్ షాక్

-ముగ్గురికి స్వల్పగాయాలు

-మహబూబాబాద్ ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాలలో ఘటన

**వేద న్యూస్, మహబూబాబాద్**



విద్యుత్తుషాక్‌తో ముగ్గురు విద్యార్థులకు స్వల్ప గాయాలైన ఘటన మహబూబాబాద్ ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాలలో జరిగింది. మంగళవారం గిరిజన ఆశ్రమ పాఠశాల వసతిగృహానికి ముందుభాగంలో మిగతా 4వ పేజీలో..



# ఆగుతున్న ఖాకీల గుండెలు..!?

- ఆఫీసర్ల మెడపై వేలాడుతున్న ఒత్తిడి కత్తి!?
- విపరీతమైన పని భారమా? రాజకీయ ఒత్తిళ్లా?
- పోలీస్ అధికారులకు 'హృదయ' పోటు ముప్పు?

**వేద న్యూస్, ఫోకస్ టీమ్ :**

ఖాకీ డ్రెస్సు వేసుకున్న పోలీసులను చూడగానే వారికి (పోలీసులకు) కాఠిన్యం, కరుకుదనం ఉంటుందనే అపప్రద కొందరిలో సాధారణంగా ఉంటుంది. కానీ, ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో పాటు ప్రభుత్వ పాలసీ, పోలీస్ ఉన్నతాధికారుల విధానాలతో పోలీసులు క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై తమ విధులు నిర్వర్తిస్తున్నారు. అయితే, వారి ఉద్యోగం మాత్రం నిత్యం సవాళ్లతో కూడుకున్నదే. కత్తి మీద సాము చేస్తున్నట్టుగా వారు ఊపిరి సలపని విధుల ఒత్తిడిని తట్టుకుని నిలబడి పని చేయాల్సి ఉంటుంది. శాంతి భద్రతల పరిరక్షణ, ఆకతాయిల ఆటకట్టు, దొంగతనాలు ఒక్కటేమిటి.. ప్రతి ఒక్క నేరానికి సంబంధించిన కేసు ఇన్వెస్టిగేషన్ విధులు నిర్వహించాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే ఖాకీల గుండెలపై భారం పడుతున్నట్టున్నది. ఊపిరి సలపనంత ఒత్తిడి తీసుకుంటూ.. విపరీతమైన పనిభారం మోస్తూ.. పై అధికారులకు సమాధానాలిస్తూ.. పోలీసు అధికారులు తమ గుండెలపై భారం మోస్తున్నారని, అది వారి గుండెపై ప్రభావం చూపుతోందని పలువురు అభిప్రాయపడు తున్నారు. ఈ క్రమంలోనే గుండెపోటు బారిన పోలీసులు పడుతున్నారని అంటున్నారు. ఈ ఏడాది ఇప్పటికే పదుల సంఖ్యలో పోలీసు అధికారులు ప్రాణాలు కోల్పోయారు.

**ఇటీవల జరిగిన ఘటనలు**

హుజూరాబాద్ ఏసీపీ మాధవి భర్త కరీంనగర్ పోలీస్ ట్రైనింగ్ కాలేజీలో డీఎస్పీగా పని చేసే మహేశ్ ఇటీవల గుండె పోటుతో మృతి చెందారు. భువనగిరి టౌన్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ పి.వెంకటేశ్, విజయపురి టౌన్ పోలీస్ స్టేషన్ హోంగార్డ్ కిషన్, బాలానగర్ జోన్ ఎస్వోటీ కానిస్టేబుల్ ప్రవీణ్, దోర్నకల్ పీఎస్ రైటర్ సోమేశ్వర్, జగిత్యాల జిల్లా కోరుట్ల పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐగా పని చేసే రాజేందర్, మార్కెట్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ కార్తీక్, సిరిసిల్ల జిల్లా గంభీరావుపేటకు చెందిన హెడ్ కానిస్టేబుల్ రమేశ్‌లు హార్ట్ ఎటాక్‌తో ప్రాణాలు కోల్పోయారు. ఈ విషాద సందర్భాల్లో సీపీఆర్ చేసినా ఫలితం దక్కకుండా పోయినట్టు తెలుస్తోంది. గుండెపోటు.. బాధిత ఖాకీల కుటుంబాల్లో తీవ్రమనోవేదనను అయితే మిగిల్చింది. కాగా, పోలీస్ అధికారులకు 'హృదయపోటు' ముప్పు ఉందా? అనే అనుమానాలను కొందరు వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు పోలీస్ అధికారుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, వారిపై ఒత్తిడిని తగ్గించి.. విధిగా వారి హెల్త్ చెకప్‌నకు సంబంధించి దృష్టి సారించాలని కోరుతున్నారు. పోలీసులు బాగుంటేనే సమాజం బాగుంటుం దనే సంగతి డిపార్ట్‌మెంట్ పై స్థాయి అధికారులకు తెలుసని, తమ సబార్డినేట్స్‌పైన ఒత్తిడి పెంచకుండా క్రమపద్ధతిలో విధులు నిర్వర్తించేలా సరికొత్త విధానాలు తీసుకురావాలని అభిప్రాయపడుతున్నారు.

మిగతా 4వ పేజీలో..

## సీఎంని కలిసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**వేద న్యూస్, గంగాధర :**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మంగళవారం హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చొప్పదండి నియోజకవర్గంలోని పెండింగ్ లో ఉన్న పలు అభివృద్ధి పనులకు సంబంధించిన విషయాలను గురించి ముఖ్యమంత్రితో ఎమ్మెల్యే చర్చించారు. ఉత్తర తెలంగాణ రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయ స్వామి దేవాలయం అభివృద్ధికి నిధులు కేటాయించాలని అలాగే నారాయణపూర్ ప్రాజెక్టును పూర్తి చేయడానికి నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. చొప్పదండి నియోజకవర్గంలోని పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి పనులకు సైతం నిధులు కేటాయించి సహకరించాలని ముఖ్యమంత్రి నీ కోరారు. చొప్పదండి నియోజకవర్గం అభివృద్ధికి నిధులు కేటాయించి సహకరిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే సత్యంకు హామీ ఇచ్చారు. నియోజకవర్గం అభివృద్ధికి నిధులు కేటాయించడానికి అనుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

## దారంతా చీకటి..!

- భయాందోళనలో ప్రజలు

**వేద న్యూస్, కమలాపూర్ :**



హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని కొత్త విద్యుత్ సబ్ స్టేషన్ ఎదురుగా ఉన్నటువంటి కాలనీకి విద్యుత్ లైట్లు లేక దారంతా చీకటి మయంగా మారింది. కాలనీవాసులు తమ తమ ఇండ్లకు వెళ్లాలంటే భయంతో వణికిపోతున్నారు. అసలే వర్షాకాలం కాబట్టి వర్షాలు కురవడం దారంతా చీకటిగా ఉండడం కాలినడకన ఇండ్లకు చేరుకునే కాలనీవాసులకు తమతమ ఇండ్లకు చేరుకునే వరకు బిక్కుబిక్కుమంటూ భయంతో నడుస్తున్నారు. అసలే ఇది పాములు, తేళ్లు ఎక్కువగా బయటకు వచ్చే కాలం అవడంతో కాలనీవాసులు దారి వెంట కాలినడకన నడిచే సమయంలో ఏ విషపురుగు కనబడుతుందో ఆదమరిచి వాటిపై కాలు వేస్తే అది తమని ఏ ప్రమాదానికి గురి చేస్తుందోనని కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు సత్వరమే స్పందించి విద్యుత్ లైట్లు అమర్చి తమ సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు. అయినా గ్రామపంచాయతీ పరిధిలో ఎన్ని కాలనీలు ఉన్నాయి ఆ కాలనీలో ఎన్ని స్తంభాలకు ఎన్ని విద్యుత్ లైట్లు ఉన్నాయి అందులో ఎన్ని వెలుగుతున్నాయి ఎన్ని వెలగట్లేదు వెలగకపోవడానికి కారణమేమిటి అనే విషయాలు సంబంధిత అధికారులు గానీ, సిబ్బంది గానీ తరచూ క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలన ఎందుకు చేయట్లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు.



## బిజెపితోనే తెలంగాణ అభివృద్ధి

**వేద న్యూస్,మిర్యాలగూడ ప్రతినిధి :**

బిజెపి రాష్ట్ర రథసారథి ఎన్.రామచంద్ర రావు ని హైదరాబాద్ లోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో కలిసిన శుభాకాంక్షలు తెలిపిన బిజెపి దళిత మోర్చా జిల్లా కార్యదర్శి ఉబ్బపల్లి నాగరాజు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ రామచంద్ర రావు సారధ్యంలో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుంది అనీ బీజేపీతోనే తెలంగాణ అభివృద్ధి చెందు తుందని అని ఆశాభావం వ్యక్తం చేశారు. అందుకు ప్రతి ఒక్క కార్యకర్త దృఢసంకల్పంతో పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



- ఎమ్మెల్యే బిఎల్ఆర్

**వేద న్యూస్,మిర్యాలగూడ ప్రతినిధి:**

మిర్యాలగూడ మండలం తకెళ్ళపాడు గ్రామంలో రైతులతో కలిసి ట్రాక్టర్ తో దమ్ము చేసి మహిళలతో కలిసి మంగళవారం నాట్లు వేసిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి రైతులకు అందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ రైతులతో కలిసి వ్యవసాయ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. రైతన్నల కష్టాన్ని మనం రైతుగా మారినప్పుడే పూర్తిగా అర్థం అవుతుంది అని అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గాన్ని అన్నపూర్ణగా పిలుస్తారు ఆ పేరు రావడానికి రైతన్నల పాత్ర కిలకం అని తెలిపారు. మన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన నుంచి రైతు రుణ మాఫీ,రైతు భరోసా,సన్నవడ్లకు 500 బోనస్ ఇలా అనేక సంక్షేమ పథకాలు అందిస్తూ రైతు ప్రభుత్వంగా రైతుల పక్షాన పనిచేస్తుంది అని తెలిపారు. గత ప్రభుత్వం రైతులను పట్టించుకోకుండా కేవలం వందల ఎకరాలు ఉన్న భూసాములను ప్రభుత్వం ధనంతో పోషించింది అని ఎద్దేవా చేశారు. కానీ ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన ఏడాదిన్నరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కల నేతృత్వంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,కోమటి రెడ్డి వెంకట్ రెడ్డిలతో పాటు క్యాబినెట్ అందరూ ఏకాభిప్రాయంతో రాష్ట్రంలో రేషన్ కార్డులు, సన్నబియ్యం,ఇందిరమ్మ ఇళ్లు ,బీసీ రిజర్వేషన్,200 యూనిట్ల ఉచిత విద్యుత్ లాంటి అనేక సంక్షేమాలను పేదలను అందించింది అని గుర్తు చేశారు. ప్రజా పాలన అందిస్తున్న మన ప్రజా ప్రభుత్వానికి ప్రజల అందరి ఆశీర్వాదాలు ఉండాలన్నారు. మనం చేసిన సంక్షేమాలను ప్రజలకు వివరిస్తూ ప్రతిపక్షాలు చేస్తున్న అబద్ధపు ప్రచారాలను తిప్పి కొట్టాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

వేద న్యూస్

బుధవారం జులై 23, 2025

# ఘనంగా మాజీ ఎంపీ వినోద్ జన్మదిన వేడుకలు

**వేద న్యూస్, బెజ్జంకి :**

బెజ్జంకి మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎంపీ బోయిన పల్లి వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలకంగా వ్యవహరించారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుగా, బీఆర్ఎస్ పొలిట్ బ్యూరో సభ్యులుగా లోక్ సభలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా ఎన్నో పదవులు చేపట్టి వాటికి వన్నె తెచ్చిన ఘనత వినోద్ కుమార్ కి ఉందన్నారు. రాజకీయాల్లోనే కాకుండా ప్రజా ఉద్యమాలు, తెలంగాణ ప్రాంతంలో వెనుకబడిన పరిస్థితులు, తెలంగాణ రాష్ట్ర అవశ్యతతోనే సాధ్యం అని, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో చెరగని ముద్ర వేశారని, ఆయన జన్మదినం సందర్భంగా ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళు సంతోషంగా ఉండాలని కాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు లింగాల లక్ష్మణ్, కనగండ్ల తిరుపతి, పాక్స్ వైస్ చైర్మన్ బండి రమేష్, ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షులు దుంబాల రాజా మహేంధర్ రెడ్డి, మాజీ సర్పంచ్లు అన్నాడి సత్యనారాయణ రెడ్డి, జెల్ల అయిలయ్య యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముక్కిస తిరుపతి రెడ్డి, నాయకులు గుబీరే మల్లేశం, నలువాల స్వామి, పట్టణ అధ్యక్షులు వంగల నరేష్, కుర్ర అయిలయ్య, యువజన విభాగం మండల అధ్యక్షులు బిగుల్ల మోహన్, విద్యార్థి విభాగం నియోజకవర్గ నాయకులు బిగుళ్ళ దుర్గ సుదర్శన్, పొట్లపల్లి శివ కృష్ణ, బీసీ సెల్ మండల అధ్యక్షులు కల్లూరి రమేష్,



మామిండ్ల తిరుపతి, పుట్ట సంపత్, అమరగొండ రాజు, ఆయిలేని నరసింహ రెడ్డి, చెరుకూరి నర్సయ్య, లింగాల బాబు, బోనగిరి ఆనంద్, నిమ్మ ప్రతాప్ రెడ్డి, రాగుల ప్రశాంత్, మొగిలి తిరుపతి, బెజ్జంకి శేఖర్, బెజ్జంకి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు చదవడం, రాయడంపై
# ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**వేద న్యూస్, వేములవాడ :**

పాఠశాలలోని ప్రతి విద్యార్థి చదవడం రాయడంపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వేములవాడ అర్బన్ మండలం చీర్లవంచ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను కలెక్టర్ మంగళవారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రతీ తరగతి గదిని సందర్శించి, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, మౌలిక వసతులు, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు, విద్యార్థులకు ఉపాధ్యాయులు పాఠాలు బోధిస్తున్న తీరునుపరిశీలించారు. ప్రతీ తరగతి గదిలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు? ఎవరైనా దీర్ఘకాలికంగా పాఠశాలకు గైర్హాజరు అవుతున్నారా అనే వివరాలను ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. ప్రతీ విద్యార్థికి సక్రమంగా చదవడం, రాయడం వచ్చేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. మధ్యాహ్న భోజనం తప్పనిసరిగా గ్యాస్ సిలిండర్ పైన తయారు చేయాలని ఆదేశించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్యాస్ సిలిండర్ ఇంకా రాకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల ఆవరణలో, ప్రహరీ వెంట మొక్కలు నాటించాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. విద్యార్థులకు సరిపడా కంటే ఎక్కువగా అందుబాటులో ఉన్న డెస్క్‌లను అవసరం ఉన్న ఇతర పాఠశాలలకు పంపించాలని సూచించారు.

## నారాయణ స్కూల్ బోనాల వేడుకలు



**వేద న్యూస్, కరీంనగర్ :**

ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని విద్యార్థులకు పరిచయం చేయడానికి నారాయణ స్కూల్, కరీంనగర్ బ్రాంచ్‌లో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సాంస్కృతికంగా ఉత్సాహంగా పాల్గొన్నారు. సాంప్రదాయ వేషధారణ, పాటలు, నృత్యాలతో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. చదువుతో పాటు విద్యార్థుల సమగ్ర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఇలాంటి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తూ నారాయణ స్కూల్ ముందంజలో ఉంటోందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏజిఎం చైతన్యరావు, జిఎం గోపాల్ రెడ్డి, డిజిఎం వెంకటరమణా రెడ్డి పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ భాస్కర్ రెడ్డిమాట్లాడుతూ, విద్యార్థులలో సాంస్కృతిక విలువలు, సమాజానికి అనురూపమైన ప్రవర్తన అలవరచేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయన్నారు.

## విద్య సంస్థల బంద్‌కు డివైఎఫ్ఐ మద్దతు

**వేద న్యూస్, హనుమకొండ :**



విద్యారంగా సమస్యల పరిష్కారం కోసం జూలై 23న, వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్ర వ్యాప్త విద్యా సంస్థల బంద్ కు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) మద్దతు ప్రకటిస్తున్నట్లు జిల్లా కార్యదర్శి డి.తిరుపతి తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ప్రైవేటు కార్పొరేటు విద్యాసంస్థలలో ఫీజులు నియంత్రించడంలో నిర్లక్ష్యం వహిస్తుందని, ఇష్టానుసారంగా ప్రైవేటు విద్యాసంస్థలలో ఫీజులు వసూలు చేస్తున్న కనీసం స్పందించలేని స్థితిలో ప్రభుత్వము అధికారులు ఉన్నారని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న డీఈవో, ఎంఈఓ పోస్టుల భర్తీ విషయంలో నిర్లక్ష్యం వహించడం వల్లే ప్రభుత్వ విద్య వ్యవస్థ కుంటుపడుతుందని, ప్రైవేటు విద్యాసంస్థలను కట్టడి చేయడంలో విద్యాశాఖ అధికారులు ప్రేక్షక పాత్రను వహిస్తున్నారు. రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న ఎనిమిది వేల కోట్ల రూపాయల పిజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, పెండింగ్ లో ఉన్న బెస్ట్ అవైలబుల్ స్కీం విద్యార్థుల ఫీజులు విడుదల చేయడం లేదని, ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామంటూనే, విద్యార్థుల బస్ పాస్ ఛార్జీలను విపరీతంగా పెంచి భారం మోపిందని, ఇప్పటివరకు రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించలేని పాలనగా మారిందని విమర్శించారు. విద్యారంగ సమస్యల పరిష్కారానికి జరుగుతున్న రాష్ట్రవ్యాప్త విద్యా సంస్థల బంద్ కి డివైఎఫ్ఐ మద్దతు ఇస్తున్నట్లు తిరుపతి తెలిపారు.



## నేడు టీఎంజేఎఫ్ హన్మకొండ కమిటీ ఎన్నిక

**వేద న్యూస్, హన్మకొండ:**

తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం (టీఎంజెఎఫ్) హన్మకొండ పట్టణ కమిటీని జూలై 24 గురువారం ఉదయం హన్మకొండలోని పబ్లిక్ గార్డెన్‌లో ఏర్పాటు చేయనున్న సమావేశంలో అధికారికంగా ప్రకటించనున్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ పట్టణానికి చెందిన మాదిగ, మాదిగ అనుబంధ కులాల జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొనాలని రాష్ట్ర అధికార ప్రతినిధి పెండ్యాల సుమన్ పిలుపునిచ్చారు. మీడియా స్వేచ్ఛను కాపాడుతూ, మాదిగ కులాల హక్కుల పరిరక్షణతో పాటు జర్నలిస్టుల సంక్షేమం కోసం తహతహలాడుతున్న టీఎంజెఎఫ్, జిల్లాలో సంఘటిత శక్తిగా ముందుకు సాగేందుకు పట్టణ కమిటీ ఏర్పాటును కీలక దశగా భావిస్తోంది. ఈ కమిటీ ద్వారా స్థానిక సమస్యలపై గళం వినిపించే వేదికను కల్పించనున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షుడు బొల్లెపాక రాజేష్, రాష్ట్ర అధికార ప్రతినిధి పెండ్యాల సుమన్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు సందేల రాజు, కార్యదర్శి కోడెపాక భాస్కర్ పాల్గొననున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి మరింత సమాచారం కోసం క్రింది నంబర్లకు సంప్రదించాలని తెలిపారు. పెండ్యాల సుమన్ 83745 42965, కోడెపాక భాస్కర్ 98668 99601

## విద్యాసంస్థల బంద్‌ను
# జయప్రదం చేయండి




**వేద న్యూస్, మిర్యాలగూడ ప్రతినిధి :**

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ దామరచర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఎస్ఎఫ్ఐ దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల వాగ్దానంలో కాంగ్రెస్ రావాలి మార్పు రావాలని చెప్పిన కాంగ్రెస్ పార్టీ అధికా రంలో వచ్చిన తర్వాత పేద మధ్యతరగతి విద్యార్థులపై సవతి తల్లి ప్రేమ చూపిస్తుం దన్నారు. ఈ బంద్ యొక్క ఉద్దేశం ముఖ్య ఉద్దేశం తెలం గాణ రాష్ట్రంలో విద్య రంగ సమస్యలను పరిష్కరించాలని పెండింగ్ లో ఉన్న స్కాల ర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని, అద్దె భవనాల్లో ఉన్న గురుకులాలకు సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనలు ఏర్పాటు చేయాలనీ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాల నీ, బకాయిలో ఉన్న గిరిజన సంక్షేమ హాస్టల్లో బిల్లులను విడుదల చేయాలి ఖాళీగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్లతో వామపక్షల విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బందుకు పిలుపునివ్వడం జరిగింది. కావున ప్రతి పాఠశాల యాజమాన్యం మాకు సహకరించగలరని కోరారు. ఈ కార్య క్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు రాహుల్, విష్ణు, అజయ్, సాగర్, మహేష్, రాజేష్, జగన్ పాల్గొన్నారు.

## గత పాలకుల నిర్లక్షంతో కాజీపేట అభివృద్ధి కుంటు పడింది



**వేద న్యూస్, కాజీపేట :**

గత పాలకుల నిర్లక్ష్యంతో కాజీపేట అభివృద్ధి కుంటు పడింది అని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం సోమిడి జంక్షన్ లో రూ.2 కోట్ల నిధులతో ఏర్పాటు చేయనున్న కాజీపేట నుంచి సోమిడి వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి పక్షంలో ఉన్నప్పుడు కాజీపేటకు తీరని అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేసిన మేము నేడు అధికారంలో వచ్చిన క్రమంలో అభివృద్ధి కార్యక్ర మాలను చేపడుతున్నామని చెప్పారు. రెండు డివిజన్ల నడుమ ఉండే ప్రధాన రహదారి కావడంతో ప్రజా రవాణాకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని కాక తీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ సహకారంతో కాజీ పేట నుంచి సోమీడి వరకు రోడ్డు పనులను చేపట్టామని అన్నారు. గతంలో కొంత మేరకు జరిగిన పనులను ఇప్పుడు పూర్తి స్థాయిలో చేపట్టామని తెలిపారు. నగర అభివృద్ధిలో కార్పొరేషన్, కూడా సమన్వయంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. సోమిడి జంక్షన్ అభివృద్ధికి రానున్న రోజుల్లో నిధులు కేటాయించి సుందరికరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 62, 63వ డివిజన్ల కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, విజయశ్రీ రజాలి, స్థానిక పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

## విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయండి

**వేద న్యూస్, హన్మకొండ:**



వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రేపు జరిగే విద్యాసంస్థల బందును జయప్రదం చేయాలని ఏఐఎఫ్ డీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని విస్మరిస్తుందని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్న కనీస మౌలిక సదుపాయాలు కరువయ్యాయని, సమస్యల వలయంలో సంక్షేమ హాస్టల్లో కొట్టుమిట్టా డుతున్నాయని వర్షాకాలంలో వర్షం కురిస్తే చాలావరకు హాస్టల్ భవనాలు, పాఠశాల భవనాలు నాని కూలిపోయే ప్రమాదం ఉందని వాటిని వెంటనే కూల్చివేసి నూతన భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. రూ.8000 కోట్ల పైచిలుకు ఫీజు రీయింబర్స్మెంట్ , స్కాలర్షిప్ పెండింగ్లో ఉండడంవల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే వాటిని విడుదల చేయాలని, ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈఓ, డిఇఓ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యార్థులకు ఉచిత బస్సు పాసులందివ్వాలని, విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్స్ చార్జీలను పెంచాలని, రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలను కట్టడి చేయాలని పటిష్టమైన ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని అనుమతి లేని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలలను సీజ్ చేయాలని ప్రైవేట్ విద్యాసంస్థలలో షూ, టై, బెల్ట్, పాఠ్య పుస్తకాల దందాపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జూలై 23 (నేడు)జరిగే విద్యాసంస్థల బందును జయప్రదం చేయవలసిందిగా తల్లిదండ్రులు, కవులు, కళాకారులు, విద్యార్థులు, విజ్ఞప్తి చేశారు.

## దశదిన కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర పద్మశాలి సంఘం నాయకులు

**వేద న్యూస్, జమ్మికుంట:**

జమ్మికుంట పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు గాజంగి అఖిల్ నానమ్మ గాజంగి లక్ష్మి దశదిన కార్యక్రమంలో భాగంగా వారి కుటుంబసభ్యులైన గాజంగి సంపత్, వెంకటేష్, వీరాస్వామి, అఖిల్ లను రాష్ట్ర పద్మశాలి సంఘం నాయకులు కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ సంగెం సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి చిలుకమారి శ్రీనివాస్, బిసి ఆజాద్ యూత్ ఫెడరేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఇప్పకాయల సాగర్, కాంగ్రెస్ నాయకులు మహాత్మ జ్యోతిబాపూలే కమిటీ అధ్యక్షులు ఇప్పలపల్లి చంద్రశేఖర్, పాత్రికేయులు జూపాక శివమణి,



టిఆర్ఎస్ నాయకులు గూట్ల మల్లికార్జున తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఆందోళన చెందవద్దు

**- సరిపడా యూరియా ఉంది**

**-కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వేద న్యూస్, నల్లబెల్లి :**

జిల్లాలో సాగుచేస్తున్న పంటలకు సరిపోను యూరియా అందుబాటులో ఉందని, రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. మంగళవారం నల్లబెల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార సంఘ సొసైటీను కలెక్టర్ సత్య శారద తనిఖీ చేసి యూరియా నిల్వలు, అమ్మకాలు, ధరలు, ఇతర ఎరువుల నిల్వలను పరిశీలించారు. నల్లబెల్లి మండలంలో రైతులు యూరియా కొరకు ఇబ్బందులు పడుతున్నారని పత్రికల్లో వచ్చిన కథనాల మేరకు కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా లక్ష 71 వేల 595 ఎకరాల్లో రైతులు పత్తి, మొక్కజొన్న ఇతర పంటలు వేశారని తెలిపారు. ఎకరానికి ఒక బస్తా (45 కిలో గ్రాముల) యూరియా వేయాలని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారని కలెక్టర్ అన్నారు. జిల్లా రైతులకు కావాల్సిన యూరియాను అందుబాటులో ఉంచామన్నారు. రైతులు ముందస్తుగా యూరియా ను కొనుగోలు చేసి పంటపోలాల్లలో నిల్వ చేసుకుంటున్నారని, దానికోసం అందరు రైతులు ఒకేసారి రావడంతో కొంత ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. జిల్లా రైతులకు సరిపడా యూరియా ఆయా కేంద్రాలకు విడుతల వారీగా అందజేస్తున్నామని తెలిపారు.

ప్రతీ నెల రైతులకు అవసరమున్నా యూరియా హకా, మార్క్ ఫేడ్ ద్వారా అందజేస్తున్నట్లు చెప్పారు. ప్రైవేట్ డీలర్ల వద్ద సైతం యూరియా ఉందని చెప్పారు. ఇప్పటి వరకు జిల్లాకు 16 వేల 865 మెట్రిక్ టన్నులు యూరియా రాగా, 11వేల 171 మెట్రిక్ టన్నులు రైతులకు అందిచామని పేర్కొన్నారు. అవసరాన్ని బట్టి యూరియా తెప్పిస్తామని అన్నారు. యూరియా ను బ్లాక్ చేసినా, అధిక ధరలకు అమ్మినా చట్ట పరంగాకఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కలెక్టర్ వెంట డిఎఓ అనురాధ, డిసిఓ నీరజ, ఆర్డీఓ ఉమారాణి ఏవో రాజిత తదితరులు ఉన్నారు.



## సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంటును సందర్శించిన కమిషనర్

**వేద న్యూస్, వరంగల్ టౌన్:**

ఉర్సు గుట్ట సమీపంలో బల్దియా 5 ఎంఎల్ డి సామర్థ్యంతో స్మార్ట్ సిటీ లో భాగంగా గతంలో ఏర్పాటు చేసిన సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ (ఎస్ టి పి) ను కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ మంగళవారం క్షేత్ర స్థాయిలో సందర్శించి పని తీరు విధానాన్ని అధికారులను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉర్సు బండ్ అభివృద్ధి పనులను పరిశీలించారు. శానిటేషన్ తనిఖీల్లో భాగం గా 32 వ డివిజన్ పరిధి దసరా రోడ్ ప్రాంతంలో కమిషనర్ శానిటేషన్ నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా మలేరియా సిబ్బంది నిర్వహిస్తున్న రిజిస్టర్ ను కమిషనర్ తనిఖీ చేసి సమర్థ నిర్వహణకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ సిబ్బంది తప్పకుండా గ్లౌజులు మాస్కులు ధరించాలని ప్రజల ఆరోగ్య సంబంధిత వివరాల ఆధారంగా ప్రతి ఇంటికి వెళ్లి పిడిఎఫ్ సర్వే నిర్వహించాలని అన్నారు. ఎంత మంది శానిటేషన్ సిబ్బంది క్షేత్ర స్థాయి లో విధులు నిర్వహిస్తున్నారని జవాన్ ను అడిగి తెలుసుకున్న కమిషనర్ రెగ్యులర్ గా హాజరు నమోదు చేసేలా చూడాలని జియో ట్యాగ్ ద్వారా హాజరు నమోదు జరుగుతుందని మధ్యాహ్న సమయం లో గ్యాంగ్ వర్క్ లు చేపడుతూ పొదలు (బూషేష్) లేకుండా శుభ్రం చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సిఎం హెచ్ఓ డా. రాజారెడ్డి, ఎంహెచ్ఓ డా. రాజేష్, ఈఈ శ్రీనివాస్, డిఈ రాజ్ కుమార్, సానిటరీ సూపర్ వైజర్ భాస్కర్, హెల్త్ ఇన్స్పెక్టర్ మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన రేషన్ కార్డుల పంపిణీ



**వేద న్యూస్, మిర్యాలగూడ ప్రతినిధి :**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని మొదటగా నల్గొండ జిల్లా వ్యాప్తంగా మిర్యాలగూడలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఆఫీసు నందు నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను అందజేయడం జరిగింది. జిల్లా పౌరసరఫరాల అధికారి తోట వెంకటేష్ మాట్లాడుతూ నల్లగొండ జిల్లా వ్యాప్తంగా నూతన రేషన్ కార్డులను మంజూరు చేయడం జరిగిందని, రేషన్ కార్డులో మంజూరులో భాగంగా జిల్లా వ్యాప్తంగా మిర్యాలగూడ లో మొదటగా లబ్ధిదారులకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో ఐదు మండలాలలో 11691 నూతన రేషన్ కార్డులను మంజూరు చేశామని 14,400 మంది నూతన లబ్ధిదారులను రేషన్ కార్డులో యాడ్ చేశామని తెలిపారు. మిర్యాలగూడలో 172 షాపులకు 6730 కార్డులు, వేములపల్లి మండలంలో 18 షాపులకు 9 కార్డులను దామరచర్ల మండ లంలో 32 షాపులకు 2073 కార్డులను మాడుగుల పెల్లి మండలంలో 26 షాపులకు గాను 1225 కార్డులను, అడవిదేవు లపల్లి మండలంలో 13 షాపులకు గాను 763 నూతన కార్డులను మంజూరు చేయడం జరిగింది. మొత్తంగా 11691 కార్డులకు 14400 నూతన మెంబర్స్ ను కార్డులలో జతపరచడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ కేతవత్ శంకర్ నాయక్, నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ లు మాట్లాడుతూ నూతనంగా విడుదల చేసిన రేషన్ కార్డులకు ఆల్రెడీ మూడు నెలల సన్నబియ్యాన్ని తీసుకోవడం జరిగిందని, లబ్ధిదారులందరూ చాలా సంతోషంగా ఉన్నారన్నారు. కార్డులు పొందిన వారందరికీ ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు ముఖ్యంగా హాస్టల్స్, గురుకులాలకు అందించే సన్న బియ్యం లో నాణ్యత ఖచ్చితంగా ఉండాలని ఏ ఒక్క విద్యార్థికి అసలు అసౌకర్యం కలిగించకూడదని అన్నారు. ఎవరైనా రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తే కఠినంగా చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు ప్రతి ఒక్కరికి సామాజిక బాధ్యత ఉంటుందని నూతన రేషన్ కార్డులు పొందడం నూతన పింఛన్లను పొందడం ఏ విధంగా ప్రజలకు అక్కు ఉంటుందో అదే విధంగా చనిపోయిన వారి పింఛన్ మరియు రేషన్ కార్డులను తిరిగి ప్రభుత్వానికి అప్పగించాల్సిన బాధ్యత కూడా ప్రజలకు ఉంటుందని గుర్తు చేశారు. నూతన రేషన్ కార్డుల మంజూరు అనేది నిరంతర ప్రక్రియ అని ప్రజలు ఎవరు కార్డు రాలేదని భయపడాల్సిన అవసరం బాధపడాల్సిన అవసరం అంతకంటే లేదని ఎవరైనా నూతనకారుల కోసం అప్లై చేసుకున్నట్లయితే వారం రోజుల్లోనే నూతన కార్డు మంజూరు అవుతుందని ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.

# అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో చికిత్స

**- ప్రాణాలు కాపాడిన మలక్‌పేట యశోద హాస్పిటల్స్ వైద్య బృందం**

**వేద న్యూస్, మిర్యాలగూడ ప్రతినిధి :**




మిర్యాలగూడ పట్టణంలో యశోద హాస్పిటల్స్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్ డైరెక్టర్ గోరుగంటి పవన్, యూనిట్ ఇంచార్జ్ కే శ్రీనివాసరెడ్డి, చిదుర శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ జిల్లాలలోని మారుమూల ప్రాంతాలకు చెందిన రోగులకు సైతం అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన అధునాతనమైన సమర్థవంతమైన వైద్య సేవలను అందించడంలో హైదరాబాద్ మలక్ పేట యశోద ఆసుపత్రి అంకితభావంతో పనిచేస్తుందని తెలిపారు. వెన్నునొప్పి సమస్య ఈరోజుల్లో చాలామందిలో సర్వసాధారణంగా కనిపించే సమస్య అనీ, వెన్నునొప్పి రాగానే వెంటనే రోగి డాక్టర్ దగ్గరికి వెళ్లడం దాన్ని స్పాండిలోసిస్ సమస్యగా పరిగణించి డాక్టర్లు దానికి సంబంధించిన మందులు ఇవ్వడం పరిపాటి కానీ అన్ని సందర్భాల్లోనూ వెన్నునొప్పికి కారణం కేవలం స్పాండిలోసిస్ మాత్రమే కాదు అని అన్నారు. వైద్యులు సరైన సమయాల్లో సరైన నిర్ధారణ చేసి కారణాన్ని కనిపెట్టి తగిన చికిత్స అందించకపోతే లోపల దాగి ఉన్న ప్రాణాంతకమైన కారణాలను కనుకోవడం, రోగి ప్రాణాలను కాపాడడం చాలా కష్టమని అన్నారు. అలాంటి ఓ తీవ్రమైన కేసు లో నిపుణులైన వైద్య బృందం అత్యవసరమైన న్యూరో సర్జరీ చేసి రోగి ప్రాణాలను కాపాడడం మా యశోద హాస్పిటల్స్ లో జరిగిందని తెలిపారు. వివరాల్లో కెళ్తే నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణానికి చెందిన వివాహిత గోన సరిత(35 సం) గత ఆరు నెలలుగా వెన్ను నొప్పితో బాధపడుతున్నారు, దాన్ని సాధారణ పని ఒత్తిడి వలన కలిగిన ఇబ్బందిగా పరిగణించి తగిన విశ్రాంతి తీసుకోవడం మొదలుపెట్టారు. అంతకంతకు నొప్పులు పెరుగుతుండడంతో స్థానిక వైద్యులను సంప్రదించారు. వారు దాన్ని స్పాండిలోసిస్ గా నిర్ధారించి పెయిన్ కిల్లర్స్ ఇవ్వడం మొదలుపెట్టారు, ఎన్ని మందులు తీసుకున్న అంతకుమించి సమస్య పెరుగుతూ వచ్చిందే తప్ప తగ్గే సూచనలు ఏమాత్రం కనిపించలేదు, పైగా కొంతకాలానికి ఆమె కాళ్లు మొద్దు బారడం మెల్లగా నడకలో తీవ్రమైన మార్పులు రావడం కొంతకాలానికి కనీసం నడవలేని స్థితికి చేరుకోవడం జరిగిందని అన్నారు. చివరికి మంచం మీద నుండి కాలు కింద పెట్టలేని పరిస్థితికి చేరుకున్న స్థితిలో ఆమెను హైదరాబాద్ మలక్పేటలోని యశోద ఆసుపత్రికి తీసుకువచ్చారని తెలిపారు. అప్పుడు కన్సల్టెంట్ న్యూరో సర్జన్ డాక్టర్ శ్రీనివాస్ బొట్ట ఆధ్వర్యంలో నిపుణులైన మలక్పేట యశోద ఆసుపత్రి వైద్య బృందం ఈ కేసును నిశితంగా పరిశీలించి మెదడు, నరాలకు సంబంధించి ఎంఆర్ఐ స్కానింగ్ చేయించారు. ఈ పరీక్షలు ఆమె వెన్నెముక లో పెరుగుతున్న కణతి బయటపడింది. సమస్య ఏంటో గుర్తించిన తర్వాత దానికి తగిన పరిష్కారాన్ని వెంటనే కనుగొనాలని సమర్థులైన మలక్ పేట యశోద ఆసుపత్రి వైద్య బృందం వెంటనే చర్యలు చేపట్టింది అత్యాధునిక ప్రమాణాలు వైద్య పరికరాలతో ఐదున్నర గంటలు శ్రమించి కన్సల్టెంట్ న్యూరో సర్జన్ డాక్టర్ శ్రీనివాస్ బొట్ట ఆధ్వర్యంలో నిపుణులైన మలక్ పేట యశోద ఆసుపత్రి బృందం రోగికి అత్యంత క్లిష్టతరమైన శస్త్ర చికిత్స చేసి ఆమె వెన్నెముకలోని ఉన్న కణతి ని తొలగించడం జరిగిందని తెలిపారు. అనంతరం ఆమెను న్యూరో ఐసీయూ తో పాటు ఫిజియోథెరపీ ద్వారా తిరిగి ఆమెను మామూలు స్థితికి తీసుకొని వచ్చారని, ఇప్పుడు సరిత మళ్లీ నిలబడి నడుస్తున్నారని తెలిపారు. ఇది తెలంగాణ మహిళల ఆరోగ్య చరిత్రలో ఒక ఆదర్శ విజయ గాథగా నిలుస్తుందని అన్నారు. అనంతరం సరిత మాట్లాడుతూ తనకు శస్త్ర చికిత్స నిర్వహించిన యశోద హాస్పిటల్స్ వైద్య బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తాను చికిత్స తర్వాత ఇప్పుడు పూర్తిగా కోలుకున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్ బొట్ట, వాసు కిరణ్ రెడ్డి, యశోద హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలకు వెళ్లాలంటే జంకుతున్న కాంగ్రెస్..!



**- స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు కాంగ్రెస్ అభ్యర్థులు కరువు**

**- మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్**


**వేద న్యూస్, గంగాధర :**

బోయినిపల్లి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య అధ్యక్షతన, మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చొప్పదండి మాజీ శాసన సభ్యులు సుంకె రవిశంకర్ హాజరై మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదామని, పార్టీ నుండి కార్యకర్తలకు, స్థానిక నాయకత్వానికి సంపూర్ణ మద్దతు ఉంటుందని భరోసానిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికారంతో సంబంధం లేకుండా గ్రామ గ్రామాన గులాబీ జెండా ఎగరాలని ఆయన ఆకాంక్షించారు. భారత దేశ చరిత్రలో అధికారంలోకి వచ్చిన 20 నెలల్లోనే ఇంత ప్రజా వ్యతిరేకత మూట గట్టుకున్న ప్రభుత్వం ఎక్కడా లేదని ఆయన విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన ఏ ఒక్క పని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించలేకపోతోందని, వాళ్లు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఇంకా ప్రారంభించలేదని, ఆయన విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి, వైఫల్యాలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారంటీలు 420 హామీలు అమలు చేయాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం ప్రజలను మరో సారి మోసం చెయ్యడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధమైంది అని, ఆయన తెలిపారు. రూ. 2 లక్షల రుణాలను మాఫీ చేసేందుకు డిసెంబర్ 9న సంతకం పెడుతా అన్నారు. ఇప్పటి వరకు చొప్పదండి నియోజకవర్గంలో ఏ ఒక్క గ్రామంలో పూర్తిగా రుణమాఫీ జరుగలేదు. కేవలం 48 % మందికి రుణమాఫీ చేసి రుణ మాఫీ పూర్తి అయిందని కాంగ్రెస్ పార్టీ రైతులను మోసం చేస్తుందని, అప్పుల భారంతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు అని మండిపడ్డారు. డిల్లీకి పోయి రుణమాఫీ చేసినం అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని ఆయన ఎద్దేవ చేశారు. కేసీఆర్ హయాంలో నాట్లప్పుడు రైతుబంధు పడుతుండే.. ఇప్పుడు ఓట్లప్పుడు పడుతున్నాయి అని అన్నారు. కేసీఆర్ జమ చేసిన రూ. 7600 కోట్లను పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లప్పుడు వేసిందు వానాకాలం పంటకు రైతుబంధు ఇవ్వలేదు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 15 వేలు రైతుభరోసా ఇవ్వాలి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్నారు. వానాకాలం రైతుబంధును ఎగ్గొట్టింది కాంగ్రెస్ పార్టీ.. కాంగ్రెస్ పార్టీ కి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ప్రతి గ్రామంలో వాట్సాప్ గ్రూప్ లు, సోషల్ మీడియా సిద్ధం చేసుకోవాలని, కేసీఆర్ హయంలో ఎలా ఉంది, ప్రస్తుతం ఎలా ఉంది అనే అంశాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చెప్పాలని ఆయన సూచించారు. కరెంటు కోతలు, రైతు భరోసా, మహిళలకు నెలకు రూ. 2,500 ఇవ్వకుండా ఎలా మోసం చేసారనే అంశాలను ఇప్పటినుండే చెప్పాల్సిన అవసరం ఉందని బీఆర్ఎస్ శ్రేణులకు సూచించారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచనలను తీసుకొని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బోయినిపల్లి మండలంలో మెజారిటీ సీట్లు గెలిచేవిధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆయన పార్టీ నేతలకు, కార్యకర్తలకు సూచించారు.

# ప్రభుత్వం కొండంత అభివృద్ధి చేసింది

**- రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**వేద న్యూస్, వరంగల్ :**



ఏడాదిన్నర కాలంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేశామని అయినా క్షేత్రస్థాయిలో ఆశించిన ప్రచారం రావడం లేదని, ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత జిల్లా పౌర సంబంధాల అధికారులదేనని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్ సిహెచ్. ప్రియాంక, ముఖ్యమంత్రి ముఖ్య ప్రజాసంబంధాల అధికారి జి. మల్సూర్ లతో కలిసి అన్ని జిల్లాల జిల్లా పౌర సంబంధాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం కొండంత అభివృద్ధి చేసింది, కానీ గోరంత కూడా చెప్పుకోలేకపోతున్నామని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏడాదిన్నర కాలంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తూ ముందుకు సాగుతున్నప్పటికీ సరిగ్గా ప్రచారం రావడం లేదని, క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లలేక పోతున్నామని తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉన్న సమయంలో చెయ్యనివాటిని చేసినట్లుగా గ్లోబెల్ ప్రచారంతో ప్రజలను మభ్యపెట్టిందని, నేడు ప్రతిపక్షంలో ఉండి కూడా ప్రజల కళ్లకు గంతలు కడుతూ గ్లోబల్ ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. తమ ప్రభుత్వం చేసినదాన్ని కూడా పూర్తిగా చెప్పుకోలేకపోతు న్నామని అన్నారు. క్షేత్రస్థాయిలో డిపిఆర్వోలు ప్రభుత్వ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన సూచించారు. మంచిగా పని చేసిన అధికారులను అభినందిస్తామని, విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారు లపై చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు.

ప్రభుత్వం చేసే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఎప్పటిక ప్పుడు ప్రజలకు చేరవేయాల్సిన బాధ్యత సమాచార శాఖల అధికారులపై ఉందని తెలిపారు. ప్రధాన కార్యాలయ అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో డిపిఆర్వో లకు ఆదేశాలు ఇస్తూ సమన్వయం చేయాలని ఆదేశించారు. ఈ వీడియో సమావేశంలో రాష్ట్ర స్థాయి అధికారులు ఆర్జేడీ జగన్, అన్ని జిల్లాల డిపిఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

# సక్కని మనసున్న 'నాయిని'

- ప్రజాసేవే రాజేందర్‌రెడ్డికి పరమావధి
- పుట్టినరోజున కూడా జనంతో మమేకం
- హంగు ఆర్భాటాలకు ఆయన ఆమడ దూరం..!
- ఉమ్మడి వరంగల్ ఎమ్మెల్యేల సమిష్టి కృషితో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంకు సీఎం గ్రీన్ సిగ్నల్







**వేద న్యూస్, హన్మకొండ:**

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి జనంతో మమేకమై ముందుకు సాగుతున్నారు. ప్రజాపాలనలో ప్రజల నాయకుడిగానే కాక ప్రజా సేవకుడిగా ఉండాలనే తపనతో మాటల్లో చెప్పడం కాకుండా చేతల్లో చేసి చూపిస్తున్నారు. నిత్యం ప్రజల్లో ఉంటున్నారు. తన పుట్టిన రోజున సైతం ఆయన హంగు, ఆర్భాటాలు, అంగరంగ వేడుకలకు దూరంగా ప్రజాసేవకే పూర్తిగా సమయం కేటాయించడం విశేషం. ప్రజాసేవే పరమావధిగా తమ శాసన సభ్యుడు ముందుకు సాగుతుండటం పట్ల పశ్చిమ అసెంబ్లీ సెగ్మెంట్ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. బర్త్ డే రోజున ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి లబ్ధిదారులకు రేషన్ కార్డుల పంపిణీ, వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు హాజరయి పూర్తి సమయం ప్రజలకు కేటాయించడంతో ఆయన అనుయూయులు, కాంగ్రెస్ వాదులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**ప్రజాప్రభుత్వ కార్యక్రమాలకే ప్రయారిటీ**

సాధారణ గల్లీ స్థాయి నాయకుడు కూడా ఎంతో ఘనంగా తన పుట్టిన రోజు వేడుకలు జరుపుతూ.. ఆ రోజు పూర్తిగా ఫ్యామిలీ, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు కేటాయిస్తుంటారు. అలాంటిది శాసనసభ్యుడి అయి ఉండి కూడా ప్రజల కోసం బర్త్ డే వేడుకలకు అంతగా ప్రాధాన్యతను ఇవ్వకుండా.. ప్రజలు, ప్రభుత్వ కార్యక్రమాలే ముఖ్యమని భావిస్తుండటం ప్రజాపాలనకు సంకేతమని పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలను కలుపుకుని ఎమ్మెల్యే నాయిని క్రికెట్ స్టేడియం కోసం సీఎం రేవంత్‌రెడ్డికి ప్రతిపాదనలు ఇవ్వగా, హన్మకొండలో ఏర్పాటుకు సీఎం రేవంత్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంతో పాటు దానికి అనుబంధంగా క్రీడా పాఠశాలను మంజూరు చేస్తామని ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలకు హామీ ఇచ్చారు. ఈ మేరకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధిలో మరో మైలు రాయిని చేరుకోవడంలో శాసనసభ్యుడు నాయిని రాజేందర్‌రెడ్డి కృషి అమోఘం అని, ఆయన మార్క్ అసెంబ్లీ సెగ్మెంట్‌పైనే కాదు జిల్లా అభివృద్ధిలోనూ ఉంటుందని నియోజకవర్గ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.




## యూరియా కొరత లేదు..

**సిద్దిపేట, వేద న్యూస్,**


'రాష్ట్రంలో ఎక్కడా కూడా యూ రియా కొరత లేదు. అవసరం మేరకు అందుబాటులో ఉంచాం. ఎవరైనా యూరియా కృత్రిమ కొరత సృష్టించి, రైతులను ఇబ్బంది పెడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం.' అని కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి, ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి గడ్డం వివేక్ పేర్కొన్నారు. మంగళవారం సిద్దిపేట జిల్లాలోని ఐడీవోసీ సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో యూరిత కొరత లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని చెప్పారు. ఇదే సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో యూరియా కొరత లేనప్పుడు క్యూలైన్‌లు, పాస్‌బుక్కులు ఎందుకు పెడుతున్నారని ప్రశ్నించారు. సిద్దిపేట జిల్లాలో యూరియా కొరత తీవ్రంగా ఉన్నదని చెప్పారు. రైతుల అవసరాలకు తగినంత యూరియాను అందించాలని కోరారు. గతంలో లేని కొరత ఇప్పుడెందుకు వస్తున్నదని ప్రశ్నించారు. ప్రభుత్వానికి ముందుచూపు లేకపోవడంతో ఈ పరిస్థితి వచ్చిందని విమర్శించారు.

## గురుకుల విద్యార్థులకు కరెంట్ షాక్

మొదటి పేజీ తరువాయి

ఉన్న రేకుల షెడ్‌కు విద్యుత్తు మరమ్మతులు చేస్తున్నారు.

8వ తరగతి విద్యార్థులు సాయికుమార్, హేమంత్, 9వ తరగతి చదువుతున్న సిద్ధార్థ లంచ్ చేసి వెళ్తుండగా రేకుల షెడ్ పైపులకు తగలగడంతో వారికి కరెంట్ షాక్ కొట్టింది. దీంతో స్వల్ప గాయాలు కావడంతో వెంటనే కేర్ టేకర్ స్థానిక ఏరియా హాస్పిటల్‌కు తరలించారు. హేమంత్, సిద్ధార్థ చికిత్స తర్వాత ఇంటికి వెళ్లగా, సాయికుమార్ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు.



## ట్యాంక్‌బండ్‌పై దాశరథి విగ్రహం..!

**-మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడి**

**-దేవేందర్‌కు దాశరథి అవార్డు ప్రదానం చేసిన మంత్రులు**

**వేదన్యూస్, రవీంద్రభారతి :**

త్వరలో ట్యాంక్‌బండ్‌పై తెలంగాణ కీర్తికి ప్రతీకగా దాశరథి కృష్ణమాచార్య విగ్రహం ప్రతిష్టించే కార్యాచరణను ప్రారంభిస్తామని సాంస్కృతిక, పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. మంగళవారం రవీంద్రభారతిలో భాషా సాం స్కృతిక శాఖ ఆధ్వర్యంలో దాశరథి కృష్ణమాచార్య శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్ పాల్గొని దాశరథి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రచయిత దేవేందర్‌కు దాశరథి అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జూపల్లి మాట్లాడుతూ.. తెలంగాణ నేలపై ఉద్యమించిన సాహితీ కిరణం దాశరథి కృష్ణమాచార్య అని కొనియాడారు. రాష్ట్రంలోని పన్నెండు వేలకుపైగా ఉన్న గ్రామ పంచాయతీల్లో దాశరథి రచనలు అందుబాటులో ఉంచుతామని చెప్పారు. యువత కోసం క్రీడల పట్ల ఆసక్తిని కలిగించే విధంగా మరో కోటి రూపాయలు కేటాయిస్తామని చెప్పారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. దాశరథి తెలంగాణ ఉద్యమానికి స్పూర్తి అన్నారు. ఆయన ప్రభావంతో ఎందరో రచనలు చేశారని, అందులో దాశరథి అవార్డు గ్రహీత దేవేందర్ ఒకరని తెలిపారు. రాష్ట్ర గీత రచయిత అందెశ్రీ, దాశరథి తనయుడు లక్ష్మణ్, కుమార్తె పాల్గొన్నారు.

## ఫుడ్ పాయిజన్‌పై హెచ్‌ఆర్సీకి ఫిర్యాదు

**వేదన్యూస్,హైదరాబాద్ :**



గురుకుల పాఠశాలలపై కాంగ్రెస్ సర్కారు తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నదని జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి ఆరోపించారు. ఈ మేరకు గురుకుల పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలపై రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌కు మంగళవారం ఫిర్యాదు చేశారు. ఇందుకు కారణమైన అధికారులపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈనెల 21న సంగారెడ్డి జిల్లా మోర్గి ఆదర్శ పాఠశాలలో చికెన్ తిన్న అనంతరం విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురై.. 11మంది దవాఖానలో చేరారని, వీరిలో పలువురి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నదని ఆవేదన వ్యక్తంచేశా రు. మంచిర్యాల జిల్లాలోని గిరిజన పాఠశాలలో పురుగుల అన్నం తినడంతో విద్యార్థులు అస్వస్థతకు లోనయ్యారని పేర్కొన్నారు. దీంతో గురుకుల పాఠశాలల్లో భోజనం చేయాలంటేనే విద్యార్థులు జంకుతున్నారని, వారి తల్లిదండ్రులు కూడా భోజన ఏర్పాటుపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం పట్టించుకోకపోవంతో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.

## ఆగుతున్న ఖాకీల గుండెలు..!?

మొదటి పేజీ తరువాయి

**హార్ట్ ఎటాక్ నివారణకు జంక్ ఫుడ్ మానేయాలి**

**-గుండె వైద్య నిపుణులు డాక్టర్ భగీరత్ అత్తె ఎండీ, డీఎం కార్డియాలజీ, ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ కార్డియాలజీ హెచ్‌వోడీ, ఫాదర్ కొలంబో ఆస్పత్రి వరంగల్**



సాధారణంగా హార్ట్ ఎటాక్, కార్డియాక్ అరెస్ట్ ఒకటే అని జనం అనుకుంటారు. కానీ, అవి వేర్వేరు అని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి. రక్తనాళాల్లో కొలెస్ట్రాల్ జామ్ కావడం వల్ల (కొవ్వు పేరుకుపోయి) గుండె కండరానికి రక్త ప్రవాహం తగ్గిపోవడం వల్ల 'హార్ట్ ఎటాక్'గా మారుతుంది. రిస్క్ ఫ్యాక్టర్స్(ప్రమాద కారకాలు..ధూమపానం, కొలెస్ట్రాల్, ఒబెసిటీ, షుగర్) ఉన్న వాళ్లలో రక్తనాళాల్లో రక్తం గడ్డ కట్టి కండరం అనేది పని చేయని పరిస్థితి ఏర్పడుతుం ది. కండరానికి అవసరమయ్యే ఆహారం, ఆక్సిజన్, గ్లూకోజ్‌ను తీసుకెళ్లే రక్తం అవేవీ తీసుకెళ్లలేదు. అసలు రక్తమే అందదు. ఫలితంగా గుండెపోటు సంభవిస్తుంది. కార్డియాక్ అరెస్ట్ అనేది గుండె కరెంటు వ్యవస్థకు సంబంధించినది. గుండె ఒక ఇల్లు వంటిది. గుండెలో 4 గదులు, తలుపులు, కరెంటు పైపుల మాదిరిగా ఉంటుంది. హార్ట్ కరెంటు వ్యవస్థలో ప్రాబ్లం వల్ల కార్డియాక్ అరెస్ట్‌కు దారితీస్తుంది. రక్తనాళం ప్రవహిస్తున్నంత సేపు పంపింగ్ వల్ల కండరానికి బలం చేకూరుతుంది. కండరం ఏ వేగంతో పని చేయాలనేది కరెంటు వ్యవస్థ నిర్ణయిస్తది. కార్డి యాక్ అరెస్ట్ అనేది వయసు, రిస్క్ ఫ్యాక్టర్స్‌తో సంబంధం లేకుండా జెనిటికల్‌గా(జన్యుపరంగా) కూడా వచ్చే చాన్స్ ఉంటుంది. హార్ట్ ఎటాక్ వచ్చిన వాళ్లలో కరెంటు ప్రాబ్లం రావచ్చు. హార్ట్ ఎటాక్ రాని వాళ్లలో కూడా కరెంటు ప్రాబ్లం రావచ్చు. పోలీస్ ట్రైనింగ్ లేదా డీజే ముందు చిన్న వయసులో ఉన్న వాళ్లు కార్డియాక్ అరెస్టు గురికావడం మనం చూడొచ్చు. వీళ్లలో కరెంటుకు సంబంధించిన ప్రాబ్లమ్స్ ఉండొచ్చు. ఫ్యామిలీలో ఒకరికి కార్డియాక్ అరెస్ట్ వస్తే మిగతా కుటుంబ సభ్యులు అప్రమత్తమై కార్డియాక్ అరెస్ట్ అయ్యే చాన్స్ ఉందా? అనేది గుండె వైద్య నిపుణుల వద్ద నిర్ధారించుకుంటే ఉత్తమం.ఇక కొంత మందికి హైపోట్రోఫిక్ కార్డియో మైపతి ఉంటుంది. అనగా గుండె కండరం కొంత మందికి మందంగా ఉంటుంది. మరికొంత మందికి డీసీఎంపీ(గుండె కండరం కొంత వీక్ బలహీనంగా) ఉంటుంది. వీళ్లందరిలో కరెంటు ప్రాబ్లమ్స్ వచ్చే చాన్సెస్ చాలా ఎక్కువ. హార్ట్ ఎటాక్ నివారణకు రిస్క్ ఫ్యాక్టర్స్(ధూమపానం, కొలెస్ట్రాల్) కూ దూరంగా ఉండాలి. కొలెస్ట్రాల్ పెంచే ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలి. ముఖ్యంగా జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలి. ఎందుకంటే జంక్ ఫుడ్ తయారీలో రిపీటెడ్‌గా ఆయిల్ బర్న్ అవుతుంటుంది. మామూలుగా వంట నూనెలో ఉండే ఓమేగా3(పాలీ అన్ సాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్) ఉంటాయి. ఈ పాలీ అన్ సాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్ గుండెకు మంచివే. కానీ, ఎప్పుడైతే ఇవి సాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్‌గా, ట్రాన్స్ ఫ్యాటీ యాసిడ్స్‌గా మారుతాయో అవి.. గుండె రక్త నాళాల్లో లేదా శరీరంలోని ఏదైనా రక్తనాళాల్లో జామ్ అయ్యే చాన్సెస్ ఉంటాయి. ఈ ట్రాన్స్ ఫ్యాటీ యాసిడ్స్.. మరగబెట్టే నూనె(హైడ్రోజినేషన్) వల్ల తయారవుతాయి. కాబట్టి జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలి. చెడు కొలెస్ట్రాల్ రక్తనాళాల్లో జమ అయి రక్తం ప్రవహించకుండా చేసి.. ప్రతి కండరానికి లేదా అవయవానికి కావలసిని ఆక్సిజన్, షుగర్ అందకుండా చేస్తుంది. కాబట్టి గుండె రక్తనాళాలు సాఫీగా పని చేయాల ంటే అన్ని రిస్క్ ఫ్యాక్టర్స్ కు దూరంగా ఉండాలి.

**ఈ కారణాలతో గుండెపోటు :**

**- డాక్టర్ ఊడుగుల సురేశ్ ఎండీ జనరల్ ఫిజీషియన్, ఎమర్జెన్సీ క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్**



గుండె కండరానికి రక్తసరఫరా చేసే 'కరొనరి ధమనులు' పూడుకుపోయినపుడు బ్లడ్ సప్లయ్ ఆగిపోతుంది. ఫలితంగా హార్ట్ ఎటాక్ వస్తుంది. 'అధిక కొలెస్ట్రాల్, అధిక రక్తపోటు, డయాబెటిస్, ధూమపానం, ఊబకాయం, ఒత్తిడి'..ఈ 6 ప్రమాదకర కారణాలు గుండెపోటుకు దారితీస్తాయి. ఈ లక్షణాలు మీలో ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించి జాగ్రత్తలు తీసుకోవాలి. రక్తచక్కెరను అదుపులో ఉంచుకోవడంతో పాటు ఆరోగ్యకరమైన బరువును కలిగి ఉండేలా జాగ్రత్త వహించాలి. ఆల్కహాల్‌ను పరిమితం చేసుకోవాలి. ప్రతిరోజూ వ్యాయామం చేయాలి. ఒత్తిడిని తగ్గించుకోవాలి. ధూమపానం ఆపేయాలి. ఆరోగ్యకరమైన ఆహార ఎంపికలకే ప్రయారిటీ ఇవ్వాలి.

## గోపన్‌పల్లిలో ఉద్యోగుల వినూత్న నిరసన

**వేదన్యూస్, సుల్తాన్‌బజార్, జూలై 22:**

రంగారెడ్డి జిల్లా గోపనపల్లిలోని భాగ్యనగర్ ఎన్జీవోస్ స్థలాలలో ప్రైవే ట్ వ్యక్తుల ఆక్రమణలను తక్షణమే తొలగించి ఉద్యోగులకు అప్పగించాలని బీటీఎన్జీవో హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు ముత్యాల సత్యనారాయణ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో గోపనపల్లిలోని ఆక్రమణలకు వ్యతిరేకంగా ఉద్యోగులు ఏడవ రోజు వినూత్నరీతిలో పోస్టర్‌లను ప్రదర్శిస్తూ ఆందోళన చేపట్టారు. రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల నుంచి పెద్దఎత్తున ఉద్యోగులు తరలివచ్చి నిరసనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణగౌడ్ మాట్లాడుతూ భాగ్యనగర్ తెలంగాణ గచ్చిబౌలి హౌసింగ్ సొసైటీకి చెందిన సుమారు 4000 మంది రిటైర్డ్, సర్వీసులో ఉన్న ఉద్యోగులు, సభ్యులకు న్యాయం జరిగేవరకు ఆందోళనను విరమించేది లేదని స్పష్టంచేశారు. ప్రభుత్వంలో భాగమై న ఉద్యోగులకు కేటాయించిన స్థలం లో ప్రైవేట్ వ్యక్తులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ.. కబ్జా చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే తెలంగాణ ఉద్యోగ సంఘాల జేఏసీ నాయకత్వ ంలో లక్షల మంది ఉద్యోగులతో ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని



హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి మల్లారెడ్డి, ఉపాధ్యక్షుడు రాజేశ్వరరావు, కోశాధికారి ఏ శ్రీనివాస్, డైరెక్టర్‌లు ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073